

# ఫిర్యాదులపై అలక్ష్యం వద్దు

- కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- ప్రజావాణిలో 90 దరఖాస్తుల స్వీకరణ

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్ :** జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాల్గొని ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా భూ సర్వే, రెవెన్యూ సంబంధిత సమస్యలు, గృహ నిర్మాణ పథకాలు, వృద్ధాప్య పెన్షన్లు, మున్సిపాలిటీ మరియు పంచాయతీ పరిపాలనకు సంబంధించిన అంశాలపై మొత్తం 90 దరఖాస్తులు స్వీకరించబడినట్లు అధికారులు తెలిపారు. ప్రతి ఒక్క ఫిర్యాదు దారిని యొక్క సమస్యను జిల్లా కలెక్టర్ శ్రద్ధగా విని, సమస్యల స్వభావాన్ని అర్థం చేసుకున్నారు.

మిగతా 2లో..



www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

మంగళవారం । 24 । మార్చి । 2026

# అర్జీలను త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ చంద్ర శేఖర్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి:** ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపించేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ తర్వాత జిల్లా అధికారులతో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ను సీరియస్ గా తీసుకోవాలి. ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం చేయవద్దు. గతంలో ఆదేశించినట్లు ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ సభలో ప్రభుత్వ ప్రాధామ్య పథ కాలు, 6 గ్యారంటీలకు సంబంధించి గ్రామపంచాయతీ, మండల, మున్సిపల్,జిల్లా వారిగా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాను తక్షణమే తయారు చేసి సిపిఓకు సమర్పించాలి. మండల ప్రత్యేక అధికారులు మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలను సందర్శించి ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక

మిగతా 2లో..

# ఈ సీసీ రోడ్డేవరికి?

- సంపన్నుల వెంచర్‌కు ప్రభుత్వ భూమి ఎసరు
- మండలిలో లొల్లి
- అక్షిత కథనాలతో వెలుగులోకి
- బడా నిర్మాణ సంస్థ కోసం వేసినట్లేనా ?
- శాసనమండలిలో గళం విప్పిన తెలంగాణ ఉద్యమ నేత,ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు

**మేడ్చల్, అక్షిత బ్యూరో :** ప్రభుత్వ స్థలంలో బడా నిర్మాణ సంస్థ కోసం సహకారమేనా? సిసి రోడ్డుపై పెద్దల సభలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు గళం విప్పారు.దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధి బౌరంపేట 166 సర్వే నంబర్లో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా 30 ఎకరాల్లో వేస్తున్న బడా నిర్మాణ సంస్థ వెంచర్ కోసం ప్రభుత్వ స్థలంలో నుండి అక్రమంగా దర్జాగా సిసి రోడ్డు వేశారు. ఈ రోడ్డు విషయమై జులై 13న అక్షిత జాతీయ తెలుగు దినపత్రికలో రోడ్డు నిర్మాణం కోసం పచ్చని





www.aakshitha.com

People's voice

అక్షిత

AKSHITHA NATIONAL DAILY

17 Jul 2025 - Page 6

జాతీయం

www.aakshitha.com

అధికార పార్టీ అండతో ఆగమేఘాల మీద

రోడ్డు విస్తరణ పనులు...

అదనపు కలెక్టర్ గుట్టుచప్పుడు కాకుండా రోడ్డు విస్తరణ పనులు పరిశీలించడలో అంతర్యమేమిటీ..?

ఫిర్యాదులు, పలు పత్రికల్లో వరుస కథనాలు వెలువడడంతో

గుట్టు చప్పుడు కాకుండా అదనపు కలెక్టర్ ఫీల్డ్ విజిట్

ప్రభుత్వ భూమిలో రోడ్డు



అక్షిత

13 Jul 2025 - Page 4

రోడ్డు నిర్మాణం కోసం పచ్చని చెట్లు తొలగింపు..

ప్రైవేట్ వెంచర్ రోడ్డు ఏర్పాటుకోసం పచ్చని చెట్లు తొలగుస్తున్న దుండగులు..

మీడియా..వివరణ కోరితే సమాధానం దాటవేస్తున్న మున్సిపల్ కమీషనర్..

ఫారెస్ట్ అధికారుల అనుమతిలేకుండా చెట్లు తొలగిస్తున్నట్లు సమాచారం

మేడ్చల్,అక్షిత బ్యూరో :

చెట్లు తొలగింపు, 15 న, బౌరంపేట ప్రైవేట్ వెంచర్ కోసం ప్రభుత్వ భూమి ధారాధత్తం, 17 న సంపన్నుల వెంచర్ కు అధికారుల మర్యాదలు, 24న దుండిగల్ రెవెన్యూ అధికారుల వైఫల్యం అంటూ అక్షిత జాతీయ దినపత్రికలో బౌరంపేట్ బాధిత రైతుల పక్షాన నిలుస్తూ వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ విషయమై, గతంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు,ప్రతి పక్ష పార్టీల నాయకులు ప్రభుత్వానికి పలు విధాలుగా

మిగతా 2లో..

## ఇంకెంత కాలం?

# ఎందుకింత ఆలస్యం!

- చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలెప్పుడు?
- ఎన్నికల ఆలస్యంపై బాల్క సుమన్ ఆగ్రహం
- గవర్నర్, హైకోర్టును ఆశ్రయిస్తామని వెల్లడి
- స్టేట్ ఎలక్షన్ కమిషన్‌కు ఫైల్ పంపాలని డిమాండ్
- ప్రజా తీర్పును గౌరవించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** ప్రజల తీర్పును గౌరవిస్తూ క్యాతనపల్లి మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ డిమాండ్ చేశారు. రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో హాజరైన అనంతరం ఆయన మీడియాతో

మిగతా 2లో..



- ఓబీసీ వర్గాల అభివృద్దే ధ్యేయం
- ఓబీసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వీర్లపల్లి శంకర్
- అభినందించిన పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

# సామాజిక న్యాయ సాధనకు కృషి

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** కాంగ్రెస్ ఓబీసీ సెల్‌ను మరింత బలోపేతం చేసేందుకు పనిచేస్తానని ఓబీసీ సెల్ చైర్మన్‌గా గాంధీభవన్లో బాధ్యతలు చేపట్టిన షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. షాద్‌నగర్

మిగతా 2లో..

# ఫిర్యాదులపై అలక్ష్యం వద్దు

మొదటి పేజీ తరువాయి..

అనంతరం సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన సూచనలు చేస్తూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన వినతులపై నిర్దిష్ట కాలపరిమితిలో స్పందిస్తూ, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను తగ్గించే దిశగా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జెవెల్ బి హరిప్రియ, జడ్.పి. సీఈఓ, ఇంచార్జ్ డిపిఓ వెంకట్ రెడ్డి, ఆర్ డిఓ ఇ. నవీన్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇంకెంత కాలం?
# ఎందుకింత ఆలస్యం!

మొదటి పేజీ తరువాయి..

మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో అక్రమ కేసులు నమోదు చేసి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను జైలుకు పంపించారని ఆయన ఆరోపించారు. బెయిల్‌పై విడుదలైన తర్వాత కూడా పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పుతూ వేధింపులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ ఎన్నికలను ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తున్నారని బాల్క సుమన్ అన్నారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం మూడు వారాలలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్‌కు ఫైల్ పంపడంలో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. ఈ అంశంపై త్వరలోనే హైకోర్టును ఆశ్రయించనున్నట్లు, అలాగే బీఆర్ఎస్ పార్టీ తరఫున గవర్నర్‌ను కలవనున్నట్లు తెలిపారు. అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాల్లో కూడా ఈ సమస్యను లేవనెత్తనున్నట్లు చెప్పారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో మొత్తం 22 వార్డుల్లో 14 వార్డులు బీఆర్ఎస్ గెలిచినప్పటికీ అధికార దుర్వినియోగంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలను అడ్డుకుంటోందని ఆయన ఆరోపించారు. కౌన్సిల్ సమావేశాల్లో జరిగిన ఘటనల్లో తమపై దాడులు జరిగాయని, పోలీసులు లాఠీచార్జ్ చేసి అక్రమ కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. దీంతో బీఆర్ఎస్ కౌన్సిలర్లు నెలరోజులుగా ఊరికి దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఉగాది పండుగను కూడా స్వగ్రామాల్లో జరుపుకోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడైనా జరిగినా క్యాతనపల్లి మున్సిపాలిటీలో చైర్మన్ బీఆర్ఎస్, వైస్ చైర్మన్ సిపిఐకే దక్కుతాయని బాల్క సుమన్ తెలిపారు. ఎన్నికలను వెంటనే నిర్వహించాలని మంత్రి వివేక్‌ను కోరుతూ, లేనిపక్షంలో అసెంబ్లీ, కౌన్సిల్, హైకోర్టు, గవర్నర్ వేదికగా పోరాటం కొనసాగిస్తామని బాల్క సుమన్ హెచ్చరించారు.

## డంపింగ్ యార్డును సందర్శించిన
# స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:**

మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ వీరన్నపేట నందు గల చెత్త సేకరణ కేంద్రమును సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పరిశీలించారు చెత్త సేకరణ కేంద్రం(డంపింగ్ యార్డ్)



లో తీసుకోవలసిన చర్యలను, అగ్ని ప్రమాదాలను రాకుండా ప్రతి రెండు రోజులకు ఒకసారి నీటిని పొడి చెత్త పై వేసి మంటలు కాకుండా అదుపు చేసేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వర్మి కంపోస్టు లను పరిశీలించారు. డంపింగ్ యార్డు లో పని చేస్తున్న సిబ్బంది కి తగు జాగ్రత్తలు తీసుకోగలరని అదనపు కలెక్టర్ సూచించారు.

# సామాజిక న్యాయ సాధనకు కృషి



మొదటి పేజీ తరువాయి..

శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ఓబీసీ విభాగం చైర్మన్‌గా తన పదవి బాధ్యతలను సోమవారం పార్టీ నాయకులు, కార్యకర్తల అభినందనల మధ్య స్వీకరించారు. ఈ కార్యక్రమం పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, సమక్షంలో ఘనంగా నిర్వహించారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఓబీసీ సెల్ మరింత బలోపేతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఓబీసీ వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం తాను మరింత కృషి చేస్తానని, సామాజిక న్యాయం సాధనలో ముందుండి పనిచేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఓబీసీ సమాజానికి అవకాశాలు పెంపొందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందుకు అందరి సహకారంతో ముందుకు సాగుతానని తెలిపారు.

మంత్రి పొన్నం ప్రభాకర్, మాట్లాడుతూ, వీర్లపల్లి శంకర్ నాయకత్వంలో ఓబీసీ విభాగం మరింత బలోపేతం అవుతుందని, ఆయనకు ఈ బాధ్యతలు తగినవేనని అభినందించారు.

ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వీర్లపల్లి శంకర్ కి శుభాకాంక్షలు తెలిపారు.

### వెల్లువెత్తిన అభినందనలు

ఓబీసీ సెల్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన వీర్లపల్లి శంకర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున అభినందించారు. పూల మాలలు బొకేలతో ముంచెత్తారు. పదవి బాధ్యతల శ్రీకరాన్ని దృష్టిలో ఉంచుకొని షాద్ నగర్ నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున గాంధీభవన్ కు తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి సభ్యుడు శ్యాంసుందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బస్వం, వైస్ చైర్మన్ అందేమోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ తదితరులు పెద్ద ఎత్తున తరలివచ్చి వీర్లపల్లి శంకర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## అర్జీలను త్వరగా పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి..

కార్యక్రమాన్ని చురుకుగా నిర్వహించాలి. క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలి.

జనగణనకు సంబంధించి తక్షణమే ఎన్యుమరేషన్ బ్లాక్ లను నిర్ణయించడంతోపాటు, సూపర్వైజర్ల తుది జాబితాను రూపొందించాలి. అంతేకాక నియామకపు తరువులు జారీ చేయాలి.

ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న దృష్ట్యా వివిధ పథకాల కింద నిధులు పొందిన అధికారులందరూ తక్షణమే యుటీలైజేషన్ సర్టిఫికెట్లను సమర్పించాలి.

జంతు సంరక్షణలో భాగంగా మిర్యాలగూడలో చేపట్టిన ఏబిసీ స్టెరిలైజేషన్ కేంద్రం పనులను వేగవంతం చేయాలి. మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ప్రతిరోజు పనులు జరిగేలా చూడాలి. దేవరకొండ ఆర్డిఓ దేవరకొండలో ఏబి సి కేంద్రం ఏర్పాటుకు రెండు ఎకరాల స్థలాన్ని చూడాలి. అందరూ మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి అన్ని మేజర్ గ్రామపంచాయతీలు, అన్ని మున్సిపాలిటీలలో ఏబీసీల ఏర్పాటుకు స్థలాన్ని చూడాలి. కుక్కల రిహబిలిటేషన్ గాను నల్గొండ మున్సిపల్ కమిషనర్ నల్గొండలో కుక్కల షెల్టర్ ను ఏర్పాటు చేయాలి. ప్రత్యేకించి ప్రభుత్వ సంస్థల ఆవరణలలో సంచరించే కుక్కలకు సెంటర్లకు తరలించే ఏర్పాటు చేయాలి. 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఒక రోజు "దత్తత" కార్యక్రమాన్ని నిర్వహించి ఆవులు, కుక్కలను దత్తత ఇచ్చేలా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్ చూడాలి. దీనికి మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ సహకార అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో ఉపాధి హామీ, తదిత అంశాలపై సమీక్షించారు. కాగా ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 40 పిటిషన్లు, ఇతర శాఖలకు 43 పిటిషన్లు, మొత్తం 83 ఫిర్యాదులను ప్రజలు ప్రజావాణిలో సమర్పించారు.

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్ట్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

# ఈ సీసీ రోడ్డేవరికి?

మొదటి పేజీ తరువాయి..

**ఫిర్యాదులు చేశారు.ఈ రోడ్డు వలన నియోజకవర్గంలో పార్టీకి చెడ్డ పేరు వస్తుందని పత్రికల్లో కథనాలు వస్తున్నాయని జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి కాంగ్రెస్ శ్రేణులు గతంలో తీసుకువెళ్లారు. మంత్రి శ్రీధర్ బాబు వెంటనే మేడ్చల్ జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులను రోడ్డు పనులను పర్యవేక్షించి తనకు నివేదిక అందజేయాలని ఆదేశించారు. అయినా సిసి రోడ్డు పనులు ఆగకుండా అధికార పార్టీలో పెద్దల అండదండతో నియోజకవర్గంలో ఓ యువ నాయకుడు ప్రోద్బలంతో దాదాపు కిలోమీటర్ కు పైగా అక్రమ సిసి రోడ్డు ఆగమేఘాల మీద పనులు పూర్తయ్యాయి. ప్రతిపక్ష పార్టీలు, స్వపక్ష పార్టీల నాయకులు పిర్యాదులు పత్రికలో వార్త కథనాలు, ఇవేమీ పట్టించుకోకుండా గుడ్డిగా కళ్ళు మూసుకున్నారని బౌరంపేట ప్రజలు మండిపడుతున్నారు. ఈ విషయమై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను శాసనమండలిలో సోమవారం జరిగిన మండలి సమావేశంలో రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభి రాజు, ఈ రోడ్డు ఎవరి కోసం వేశారు, టి జి ఐ సి కోసం వేశారా వేస్తే ల్యాండ్ అక్విజియేషన్ చేశారా??? నష్టపోయిన రైతులకు ఏమైనా లాభం చేకూర్చారా? ఇరువైపుల ప్రభుత్వ భూమి ఉండగా మధ్యలో సిసి రోడ్డు వేశారు ఈరోజు తర్వాత అక్కడ 30 ఎకరాల వెంచర్ వచ్చింది?? ఈ రోడ్డు ఎవరి ప్రయోజనం కోసం వేశారు, జిల్లా మంత్రి నివేదిక కోరిన పనులు ఎందుకు పూర్తయ్యాయి, పెద్దల నుండి ఫోన్ కాల్ రాగానే చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రజలకు తెలియడం లేదని ఏమ్మెల్సీ శంభిపూర్ రాజు ప్రభుత్వాన్ని మండలిలో ప్రశ్నించారు. దీంతో స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు వెంటనే బౌరంపేట అక్రమ సిసి రోడ్డుపై సంబంధిత శాఖతో మాట్లాడి విచారణకు ఆదేశిస్తామని శాసనమండలి సాక్షిగా మంత్రి శ్రీధర్ బాబు సభా వేదిక సాక్షిగా వివరణ ఇచ్చారు. దీంతో హర్షం వ్యక్తం చేసిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు , నియోజకవర్గంలో నెలకొన్న అన్ని సమస్యలు విడతలవారీగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ప్రతిపక్ష పార్టీ నాయకులను కోరుతున్నారు.**

## అర్జీలను క్షేత్రస్థాయిలో
# పరిశీలించాలి

**కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్, అక్షిత బ్యూరో: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో



నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 233 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరి కొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉంచవద్దని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

## అక్రమంగా గద్దె ఎక్కినవారే అక్రమ అరెస్ట్ చేపిస్తారు

### పిఏసిఎస్ డైరెక్టర్ కాయిత రాజ్ కుమార్

**కాజీపేట్, అక్షిత న్యూస్:** బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికై కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానలతో ప్రజలను ఆరు గ్యారంటీ పేర్లతో మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్‌ని ప్రశ్నించెందుకు,అసెంబ్లీ ముట్టడికి తరలివెళ్తున్న బీజేపీ నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేశారనీ ఈ అక్రమ అరెస్టులను ఖండిస్తూ బీజేపీ నాయకులు కాజిపేట్‌లో



ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పిఏసిఎస్ డైరెక్టర్,బీజేపీ నాయకులు కాయిత రాజ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ బీజేపీ నాయకులను కార్యకర్తలను తెల్లవారుజామున అరెస్ట్ చెయ్యడం సరికాదని హేచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ మేరకు ఆరు గ్యారంటీ అమలు చేసేదాకా తమ పోరాటం ఆగదని ఈ సందర్భంగా హెచ్చరించారు. అన్యాయాలను ఎదిరించి ప్రజలకు న్యాయం చేసేందుకు పోరాటం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంత భయం ఎందుకని ఎద్దేవ చేశారు.

ఈ సమావేశంలో బీజేపీ నాయకులు మేకల శ్రవణ్ యాదవ్, రేణికుంట్ల కళ్యాణ్ కుమార్, గంధసిరి శ్రీకాంత్,గిరి తిరుపతి,ప్రశాంత్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభయ హస్తం మేనిపెస్టో పేరుతో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను మోసం చేశారు

### శాసన మండలిలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

### మాజీ సర్పంచులకు, ఎంపీటిసిలకు, జడ్పీటిసిలకు పెన్షన్ ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలి

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** 2023 అసెంబ్లీ ఎన్నికలలో అభయ హస్తం పేరుతో మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పొందుపరిచిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల గౌరవ వేతనం,పెన్షన్ల పంచాయతీ వ్యవస్థ గురించి శాసనమండలిలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన గళాన్ని వినిపించారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసన మండలిలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లకు నెలకు 1500 గౌరవ వేతనం, సర్పంచులకు, ఎంపిటిసిలకు 6500 నుండి మరియు జడ్పిటిసిలకు ఎంపిపిలకు 13000 నుండి గౌరవ వేతనం పెంచుతామని చెప్పారని వివరించారు. మాజీ సర్పంచులకు, ఎంపిటిసిలకు జడ్పిటిసిలకు పెన్షన్ కూడా అందిస్తామని అభయ హస్తం మేనిఫెస్టోలో 2023లో కాంగ్రెస్ పార్టీ పొందుపరిచి అధికారంలోకి వచ్చిన అనంతరం ఇచ్చిన హామీలను తప్పారని కాంగ్రెస్ ప్రభుత్వానికి శాసనసభలో గుర్తు చేశారు ఉమ్మడి పాలమూరు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.



అలాగే గ్రామ పంచాయతీ కరోబార్లను జూనియర్ సెక్రెటరీలుగా గుర్తించి గౌరవ వేతనం ఇవ్వాలని, పంచాయతీ సిబ్బందికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే వేతనం చెల్లించాలని తెలిపారు.ఈ సందర్భంగా మేనిఫెస్టోలో 25వ పేజీలో పొందుపరిచిన హామీలను తప్పకుండా నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని దానికి అనుగుణంగానే స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఇచ్చిన హామీలను ఎప్పటిలోగా అమలు చేస్తారో తెలియజేయాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి శాసన మండలిల సంబంధిత మంత్రిని కోరారు.

## పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**యాదాద్రి భువనగిరి, అక్షిత న్యూస్:** సోమవారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పరీక్షా కేంద్రంలో నిర్వహణ ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు తదితర అంశాల గురించి అడిగి తెలుసున్నారు. పరీక్ష పూర్తయిన తర్వాత పోలీస్ బందోబస్తుతో పరీక్ష పేపర్లను జాగ్రత్తగా తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యువత వ్యాపార రంగంలో రాణించాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు

**కోదాడ అక్షిత ప్రతినిధి:** పట్టణంలోని వాహనదారులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన హై టచ్ కార్ కేర్ సర్వీస్ పాయింట్ ను మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు సోమవారం ఘనంగా ప్రారంభించారు. పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, స్థానిక కౌన్సిలర్ గుండపనేని పద్మావతి నాగేశ్వరరావులతో కలిసి రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విదేశీ సెన్సార్ టెక్నాలజీతో కూడిన ఆటోమేటిక్ కార్ వాష్ అండ్ డిటైలింగ్ సేవలు కోదాడలో అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ఆటోమొబైల్ రంగంలో వస్తున్న మార్పులను యువత అందిపుచ్చుకోవాలని, ఈ రంగంలో అద్భుతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు టి.సుబ్బారావు, పోలంపల్లి సురేష్ గౌడ్ ముఖ్య అతిథులను శాలువా, మెమెంటుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ళ



కృష్ణారావు చలమారెడ్డి, పొలంపల్లి వీరబాబు గౌడ్ , చిలుకూరు మాజీ సర్పంచి కడియాల వెంకటేశ్వర్లు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## వరి పంట నమూనాలను సేకరించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి మండలం లోని గౌరి గూడెం, సిద్ధారం, రేజర్ల గ్రామ రైతులు సాగుచేసిన శ్రీ రామ అగ్రి జెనెటిక్స్ కంపెనీకి చెందిన పిఎన్ఆర్- 15048 అను వరి రకం తాలు కంకులు అధిక మొత్తంలో వచ్చాయని రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు ఆయా గ్రామాల రైతులకు సంబంధించిన వరి పంటను వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించి నమూనాలను సేకరించి త్వరితగతిన నివేదికను అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి. సుచరితాదేవి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కృషి విజ్ఞాన కేంద్రం ,డాక్టర్ టి. పావని కీటక శాస్త్రం కె వి కె పి ఎస్ ఎం ఫణి శ్రీ విస్తరణ శాస్త్రవేత్త కేవీకే వైరా, టి.వేణుమాధవ్ విత్తన ధృవీకరణ అధికారి వరంగల్, మండల వ్యవసాయ అధికారి వై. శ్రీనివాసరావు, మండల వ్యవసాయ విస్తరణ అధికారి కే. ఆశాజ్యోతి మరియు రైతులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతాభినందనలు

### కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గంగిశెట్టి ప్రసాద్

**సత్తుపల్లి,అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా తనను నియమించినందుకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి సిఫార్సు చేసి తనకు కొత్త కార్యవర్గంలో అవకాశం కల్పించినందుకు ముందుగా నమస్కారాలు తెలియపరచుకుంటున్నానని గంగిశెట్టి ప్రసాద్ తెలిపారు.తన నియామకానికి సహకరించిన సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి, అలాగే రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కు, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు,రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు నమస్కారాలు తెలియపరచుకుంటున్నానన్నారు. 77 సంవత్సరాలుగా మా కుటుంబం కాంగ్రెస్ పార్టీకి అంకితమై ఉన్నది కీర్తిశేషులు మా తాత గంగిశెట్టి జగన్నాథం ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు రజాకార్ల టైంలో ఇక్కడ జాతీయ జెండాలు ఎత్తి 42 రోజులు మధిర సబ్ జైలులో ఉండటం స్వాతంత్ర పోరాటనేపథ్యంలో పోరాడడం జరిగింది. మా తండ్రి గంగిశెట్టి మురళి మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కు అత్యంత సన్నిహితులు ఈ నేపథ్యంలో నేను చిన్నతనం నుండి వీరి బాటలో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా మంచి పాత్ర పోషించుట జరిగింది అని దీని వలన 1990 సంవత్సరం నుండి ఏఎంసీ డైరెక్టర్‌గా 1999 నుండి 2004



వరకు ఎంపీటీసీగా, డీసిఆర్ సాంప్రదాయేతర ఇంధల వనరుల మెంబర్‌గా 1999 నుండి 2014 వరకు జిల్లా కాంగ్రెస్ సెక్రటరీగా కాంగ్రెస్ పార్టీలో పని చేయడం జరిగింది. ఇన్ని అవకాశాలు కల్పించిన పార్టీకి ఎల్లవేళలా తాను అత్యంత విశ్వాస పాత్రునిగా ఉండి పార్టీ ఆదేశించిన కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేసి పార్టీ రుణం తీర్చుకుంటానని జిల్లా పార్టీ బలోపేతానికి సత్తుపల్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఇందుమూలంగా తెలియ చేస్తున్నానని అన్నారు.

## కోతుల బెడదను తొలగించిన మందపాటి

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి పట్టణంలోని 21వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన మందపాటి ప్రభాకర్ రెడ్డి వార్డులోని



కోతులు విపరీతంగా వార్డు ప్రజలకు ఆటంకం కలిగించడంతో, సోమవారం సుమారు 100 పైగా కోతులను పట్టించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డ్ ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేయడంతో, వారి సమస్యలను తీర్చేందుకు ఈ విధంగా కోతులు పట్టించి ప్రజల ఇబ్బందులు తీర్చానని అన్నారు.





## మహబూబ్ నగర్‌లో మినీ సరస్ ఫెయిర్ 2026 సందర్భంగా

# భరోసా కేంద్రం అవగాహన స్టాల్ ప్రారంభం

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:**
మహబూబ్ నగర్ పట్టణంలోని శిల్పారామంలో 23 నుండి 29.వరకు డి.ఆర్.డి.ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మినీ సరస్ ఫెయిర్‌లో గ్రామీణ స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన చేనేత, హస్తకళ మరియు ఆహార ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలు జరుగుతున్నాయి. ఈ ఫెయిర్‌కు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, మహబూబ్ నగర్ జిల్లా పోలీసుల తరఫున మహిళలు మరియు బాలబాలికల భద్రత కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం సేవలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయబడింది.

జిల్లా ఎస్పీ డి. జానకి, ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ స్టాల్‌ను మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మాల మమత చేతుల మీదుగా ప్రారంభించబడింది.

ఈ సందర్భంగా భరోసా కేంద్రం ద్వారా అందించే సేవలు మరియు లాభాలను ప్రజలకు వివరించారు..

మహిళలు, బాలబాలికలపై జరిగే హింస, వేధింపులు, దౌర్జన్యాలకు గురైన బాధితులకు సురక్షిత వాతావరణంలో సహాయం

కౌన్సిలింగ్ సేవలు ద్వారా మానసిక ధైర్యం కల్పించడం

అవసరమైనప్పుడు న్యాయ సహాయం మరియు కేసులపై మార్గదర్శకం

మెడికల్ సపోర్ట్ మరియు ఇతర అత్యవసర సేవలు

బాధితులకు సంబంధించిన ఫిర్యాదులను వేగంగా స్వీకరించి, సంబంధిత విభాగాలతో సమన్వయం చేయడం కుటుంబ వివాదాల పరిష్కారం కోసం సమాధానపూర్వక చర్చలుభరోసా కేంద్రం సభ్యులు స్టాల్‌ను సందర్శిస్తున్న ప్రజలకు ఈ సేవలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పిస్తూ, ఎలాంటి సమస్యలు వచ్చినా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

మహబూబ్ నగర్ జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు కట్టుబడి ఉన్నారని, మహిళలు మరియు పిల్లల రక్షణకు భరోసా కేంద్రం ఒక విశ్వసనీయ వేదికగా పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ క్రమంలో డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, వుమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, భరోసా ఇంచార్జి అరుణ, భరోసా కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

# ఖమ్మం సాహితీ లెజెండ్ లెనిన్ శ్రీనివాస్‌కి స్వర్ణ నంది ఉగాది పురస్కారం




**ఖమ్మం/అక్షిత బ్యూరో:** ఖమ్మం జిల్లాకి చెందిన ప్రముఖ కవి లెనిన్ శ్రీనివాస్ స్వర్ణ నంది ఉగాది పురస్కారం అందుకున్నారు. నిన్న ఖమ్మం రామగిరి ఫంక్షన్ హాల్‌లో మొగిలి అండ్ ఎన్ ఎస్ ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశేష సేవలు అందించిన వారిని గుర్తించి స్వర్ణ నంది ఉగాది పురస్కారాలు అందించారు. నిన్న లెనిన్ శ్రీనివాస్‌కు స్వర్ణ నంది పురస్కారంతో పాటు మెమొంటో అందుకున్నారు.

లెనిన్ శ్రీనివాస్ వికాస వేదిక సాహిత్య సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా అనేక సాహిత్య కార్యక్రమాలను నిర్వహించారు. ఇప్పటి వరకు ఆరు పుస్తకాలను ముద్రించి ఆవిష్కరించారు.వీరిని ఖమ్మం సాహితీ లెజెండ్ అని ప్రశంసిస్తూ ఉంటారు. అనేక మంది బాల కవులను వర్ధమాన కవులను ఉభయ తెలుగు రాష్ట్రాలలో జరిగే అనేక సాహిత్య కార్యక్రమాలకు పరిచయం చేశారు. కవి లెనిన్ శ్రీనివాస్ ను జనవరి 4వ తేదీన త్రిపుర రాష్ట్ర గవర్నర్ డాక్టర్ నల్లు మహీంద్రా సేన రెడ్డి కర్ణాటక మాజీ స్పీకర్ రమేష్ కుమార్ ఆంధ్ర రాష్ట్ర స్పీకర్ అయ్యన్నపాత్రుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ప్రపంచ తెలుగు మహాసభల్లో విశిష్ట సాహిత్యం వేదికగా ప్రశంసించారు.అనేక మందికి సాహిత్య పుస్తకాలు ఉచితంగా అందజేశారు. అనేక సాహితీ మిత్రులకు హితబోధికంగా ఆర్థిక సహాయం చేశారు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మంచి గుర్తింపు పొందారు. సాహిత్యంతో పాటు అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ చట్టం చేయాలి

### ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్




**వలిగొండ/అక్షిత న్యూస్:**
వలిగొండ మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ–సిపిఐ, అఖిలభారత యువజన సమాఖ్య–ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారి కూడలి వద్ద కామ్రేడ్ మారోజు నరసింహ చారి అధ్యక్షతన భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95 వర్ధంతి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్న వయసులోనే తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం ప్రాణాలను అర్పిం చడం జరిగినది అని అన్నారు 75 సంవత్సరాల స్వతంత్ర దేశంలో ఇంకా హార్దిక, అసమానతలు వివక్షల కొనసాగుతూనే ఉన్నాయని వీటి పైన యువత పోరాడాలని అసమానతలు లేని సమాజం నిర్మాణం చేయాలని అన్నారు.ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ బ్రిటిష్ కు వ్యతిరేకంగా ఉద్యమించి ఈ దేశ స్వతంత్రం కోసం ఉరికంభాన్ని ముద్దాడిన ఈ గొప్ప స్వాతంత్ర పోరాట యోధులు భగత్ సింగ్ రాజు గురు సుఖ్ దేవ్ లు అని అన్నారు వారి ఆలోచన విధానాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు యువత చెడుదారులకు గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు అదేవిధంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ చట్టం చేసి పార్లమెంట్లో బిల్లు పెట్టి ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు పోలేపాక యాదయ్య, పులిపల్పుల మల్లేశం, గుండెగాని నాగరాజ్, కట్ల యాదగిరి, మచ్చ లక్ష్మీనారాయణ, కనకబోయిన ఆంజనేయులు, తాలూకా యాదగిరి, కనకబోయిన నందు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

- పట్టణంలో నీటి సరఫరా సమస్యల పై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి....
- పైప్‌లైన్ లీకేజీలు రిపేర్‌లపై వెంటనే స్పందించాలి....
- 21వ వార్డులో మిషన్ భగీరథ మెయిన్ పైపు లైన్ మర్మమ్మత్తులు పరిశీలిస్తున్న మునిసిపల్ చైర్మన్ కుసుమ వెంకట్ రత్నం బాబు, కమీషనర్ రమాదేవి






**కోదాడ, అక్షిత ప్రతినిధి:**
కోదాడ పట్టణం లో రాబోవు వేసవి లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు ముమ్మరం చేయాలనీ కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. సోమ వారం కోదాడ మునిసిపల్ పరిధిలోని 21 వార్డు హుజూర్ నగర్ రహదారి పై పెట్రోల్ బంక్ ఎదురుగా మిషన్ భగీరథ మెయిన్ పైపు లైన్ మర్మమ్మత్తులను కమీషనర్ రమాదేవి, కౌన్సిలర్ కట్టే బోయిన జ్యోతి శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు.వేసవి లో నీటి సరఫరా సమస్యల పై మునిసిపల్ నీటి సరఫరా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.పైప్ లైన్ లీకేజీలు రిపేర్‌లపై వెంటనే స్పందించాలన్నారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉండే వార్డుల్లో వాటర్ ట్యాంకర్ ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కమిషనర్‌కు ఆదేశించారు.నిరుపయోగంగా ఉన్న బోర్లు గుర్తించి మరమ్మత్తులు చేయాలన్నారు. పట్టణ ప్రజలు ఏ సమస్య ఉన్నా స్థానిక కౌన్సిలర్ ద్వారా తన దృష్టి కి తేవాలన్నారు. సమస్యలను ఎమ్మెల్యే పద్మావతి సహరకారం తో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ల కృష్ణారావు ధన మూర్తి మున్సిపల్ సిబ్బంది తుంకోజు రంగా చారి ఉన్నారు.

## పాతికేళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల

# ఆత్మీయ సమ్మేళనం..

**రామన్నపేట అక్షిత ప్రతినిధి:**
దాదాపు పాతికేళ్ల తర్వాత తమ స్నేహితులు, చదువు చెప్పిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు మురిసిపోయారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ సందడిగా గడిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో ఏవీఎం హైస్కూల్ 2000– 2001 సంవత్సరం (సిల్వర్‌జూబ్లీ)కార్యక్రమాన్ని ఆదివారం అమృతవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ గురువులను గురువులు ఉయ్యాల రాములు, గోపాల్ రెడ్డి, ఏనుగు లక్ష్మారెడ్డి లను శాలువతో ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదాలను పొందారు.ఈ సందర్భంగా ఉన్నత స్థానాలకు ఎదిగిన తమ పూర్వ విద్యార్థులను చూసి గురువులు ఆనందించారు. జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. తమపై విద్యార్థుల ప్రేమాభినాలు ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నారు. విద్యార్థినీవిద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశలో గురువులతో మెలిగిన సందర్భాలను తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మేడబోయిన ఉపేందర్, ఆవుల నరేందర్, గాదే సతీష్, గాదే రాము, నోముల చంద్రశేఖర్, నల్ల వెంకట్రెడ్డి, ఆకవరపు ఉదయ్ కుమార్, అప్పం సంతోష్, కోనూరు లింగ స్వామి, గుమ్ముల నర్సిరెడ్డి , మహేష్, కవిత ,ప్రీతీ కవిత, హేమలత, మమత, సత్యశ్రీ, రాపోలు శ్యాంసుందర్, కొండా వెంకటేశం,శివకుమార్ ,రెవణాల సత్యనారాయణ, మథిన్, ఎస్కే మహబూబ్, జానీ,సునీత తదితరులు పాల్గొన్నారు.



# నేలకొండపల్లిలో బీజేపీ నాయకుల అరెస్టు




**ఖమ్మం/అక్షిత బ్యూరో:** భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళున్న భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ వెళ్తున్న బిజెపి నాయకులను నేలకొండపల్లి ఎస్సై సంతోష్ అరెస్టు చేసి నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించారు.

ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను వచించిన కాంగ్రెస్ మెడలు వంచుదాం సోయి తప్పి పేదల ఉసురు పోసుకుంటున్న రేవంత్ సర్కార్ కు సురకలు పెడదాం. తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ ప్రజల బతుకులను ఆగం చేస్తూ భావితరాలను భవిష్యత్తును ప్రశ్నార్ధకం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి అరాచక కమిషన్ల పాలనను నిలదీస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు నేతృత్వంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న భారతీయ జనతా పార్టీ నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు గోవిందరావు బాజా రామకృష్ణ మరియు బిజెపి సీనియర్ నాయకులు భవనాసి దుర్గారావు యువ మోర్చా మండల అధ్యక్ష కార్యదర్శులు తంగేళ్ల సతీష్ జల్లా సురేష్ గిరిజన మోర్చా అధ్యక్ష కార్యదర్శిలు తేజావత్ నాగరాజు మూడు రమేష్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పుట్ట సత్యనారాయణ ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు పిట్టల సూరిబాబు ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కొదమగుండ్ల స్వామి దాసు బిజెపి నాయకులు గెల్లా చక్రపాణి బానోత్ శ్రీను తొగటి నాగ చారి మండల సోషల్ మీడియా కన్వీనర్ కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఆకలితో ఉన్న బిడ్డకు గుడ్డు ఇవ్వడం తప్పా లేక ఆకలిని పట్టించుకోకపోవడమే తప్పా..

- బొడ్డు కిరణ్




**ఉమ్మడి నల్గొండ, అక్షిత బ్యూరో:**

ఇటీవల కాలంలో గరికపాటి నరసింహారావు గారు మధ్యాహ్న భోజనం, గుడ్లు అందించడం అవసరం లేదు పిల్లలు శోభనం పెళ్లి కొడుకుల్లా వస్తున్నారని అన్నవి చాలామందిని బాధ పెట్టాయి. దీన్నిబట్టి చూస్తే వారి వ్యాఖ్యానాలు పేద పిల్లల ఆకలి, పోషణ, విద్య హక్కును తేలిగ్గా తీసుకున్నట్లు కనిపిస్తున్నాయి.

గరికపాటి నరసింహారావు గారు హిందూ ధర్మం, సంస్కృతి పై ఎన్నో ప్రవచనాలు చేసిన వ్యక్తి, పైగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మీరు పేద విద్యార్థులు తీసుకునే ఆహారం పట్ల మీరు చేసిన వ్యాఖ్యానాలు పూర్తిగా రాజ్యాంగ స్ఫూర్తి కి విఘాతం కలిగించాయి. అయితే ఈ దేశంలో కూడు, గుడ్డ, వసతి అనేవి ప్రజల కనీస ప్రాథమిక అవసరాలు అవి పూర్తిగా లభ్యమైనప్పుడు మాత్రమే

వారి పని పైన విద్య పైన దృష్టి సాదించగలుగుతారు. పైగా భారతదేశంలో అమలు చేసే మధ్యాహ్న భోజన పథకం ప్రపంచంలోనే అతి పెద్ద స్కూల్ ఫీడింగ్ ప్రోగ్రాం. ఇది భారతదేశంలో రోజుకి 11 నుండి 12 కోట్ల మంది పిల్లలకు హాట్ కుక్డ్ మీల్ ని అందిస్తుంది. ఇటీవల కాలంలో నిర్వహించిన సర్వే వల్ల పేద పిల్లలకు అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయి. దీనివల్ల పిల్లలకు రోజుకు 450 - 700 క్యాలరీలు మరియు 12 -20 గ్రాముల ప్రోటీన్ అందుతుంది. ఫలితంగా తక్కువ బరువు, తక్కువ ఎత్తు వేస్టింగు తగ్గుతాయి. అనీమియా పోషణ లోపం తగ్గుతుంది. శారీరక ఎదుగుదల కాగ్నిటివ్ డెవలప్మెంట్ మెరుగవుతాయి.దీనివల్ల భారతదేశంలో ప్రైమరీ స్కూల్ ఎన్రోల్మెంట్ 16 -19 పర్సంటేజ్ పెరిగింది. మధ్యాహ్నం భోజనం ఫలితంగా విద్యార్థుల హాజరేటు 70% నుండి 75 శాతానికి పెరిగింది. ఆకలి లేకపోవడం వల్ల పిల్లలు రెగ్యులర్ గా పాఠశాలకు వస్తున్నారు . పైగా వివిధ కులాలు, మతాలు వర్గాల పిల్లలు కలిసి భోజనం తినడం వల్ల సోషలైజేషన్ పెరుగుతుంది.

కుల వివక్షత తగ్గుతుంది. అనేకమంది మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అనేకమంది పేద కుటుంబాలకు ఒక పూట భోజనం ఉచితం వల్ల ఆర్థిక భారం తగ్గుతుంది ఇతర అవసరాలకు డబ్బు ఆదా అవుతుంది.మధ్యాహ్న భోజన పథకం దేశవ్యాప్తంగా డ్రాప్ అవుట్ రేటు తగ్గించింది హాజరు శాతని పెంచింది. గుడ్లు పెట్టడం వల్ల పిల్లలకు ప్రోటీన్ విటమిన్లు వస్తాయి పేదల ఇళ్లలో ఇవి లభించవు. తెలంగాణలో లక్షలాది మంది పేద దళిత గిరిజన పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు వాళ్లకు ఇంట్లో సరైన భోజనం లేకపోతే ఆకలితో చదువు ఎలా వస్తుంది? పేద పిల్లల ఆకలిని పోషణ లోపాన్ని శోభనం పెళ్ళికొడుకులు అని అవమానించడం సరైంది కాదు. వాళ్ళ భోజనం కోసం రావట్లేదు బతకడానికి చదువుకోవడానికి ఒక అవకాశం కోసం వస్తున్నారు. అన్నదానం అనేది హిందూ ధర్మంలో అత్యుత్తమమైన దానం అదే ప్రభుత్వం పేద బిడ్డలకు అందిస్తుంటే దాన్ని తప్పుగా చెప్పడం ధర్మానికే విరుద్ధం కదా??

గుడ్డు అంటే గాడిద గుడ్డు అని అనడం ఎందుకు? అది పిల్లల పోషణకు శాస్త్రీయమైన నిరూపితమైన ఆహారం ఆకలితో ఉన్న బిడ్డకు గుడ్డు ఇవ్వడం తప్పా లేక ఆకలిని పట్టించుకోకపోవడమే తప్పా?? ఒక్కసారి మీరే ఆలోచించండి. గరికపాటి గారు తన మాటలను సమీక్షించి పేద పిల్లల బాధను అర్థం చేసుకొని క్షమాపణ చెప్తే మరింత గౌరవం పెరుగుతుంది. విద్యా, పోషణ రెండు కలిసి ఉంటేనే దేశం ముందుకు వెళుతుంది.

# ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోరిపల్లి శ్రీను



**ఖమ్మం/అక్షిత బ్యూరో:**
ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతంకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కోరిపల్లి శ్రీను.
హైదరాబాద్ వారి నివాసం జరిగిన పుట్టినరోజు వేడుకలలో పాల్గొని శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో కనకపుడి వీరస్వామి వెంకన్న మునగలేటి వీరస్వామి పిల్లిగుండ్ల ముత్తయ్య జంగం నగేష్ కొండపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.



## మతోన్మాదాన్నికి వ్యతిరేకంగా

# యువత ఉద్యమించాలి

-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** సామ్రాజ్య వాదానికి మతోన్మాదాన్నికి వ్యతిరేకంగా యువత ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భానుప్రసాద్ పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర్య సమర యోధుడు విప్లవ వీరుడు షాహిద్ భగత్ సింగ్ 95 వ వర్ధంతిని ఏఐవైఫ్ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం కర్నాటి కృష్ణయ్య భవనం లో నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నాటి భాను ప్రసాద్ మాట్లాడారు. భగత్ సింగ్ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాకుండా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దోపిడి వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు న్నారు.నేటి పరిస్థిలో ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద శక్తులు తమ అధిపత్యాన్ని పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని కార్పొరేట్ దోపిడీ ప్రజలపై ప్రారంభిస్తుందని విమర్శించారు. దేశంలో పెరుగుతున్న మతోన్మాద శక్తులు ప్రజలను మతాల పేరుతో విభజించి సామాజిక ఐక్యతను దెబ్బతీస్తున్నాయని తెలిపారు.

బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాంతరంగిక భద్రత రక్షణ కు విగాథం కలిగించే విధంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించి దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని భవిష్యత్ తరాలకు ఉపాధి అవకాశాలు లేకుండా మళ్లీ సామ్రాజ్యవాద కబంధహస్తాలకిందకి దేశాన్ని నెట్టివేస్తున్నారన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాధాన్ని గడగడలాడించిన విప్లవ వీర కిశోరం భగత్ సింగ్ స్ఫూర్తితో బలమైన సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు ఏఐవైఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ ఏఐవైఫ్ మండల కార్యదర్శి పాలపాటి అశోక్ సిపిఐ టౌన్ నాయకులు కాశబోయిన అయోధ్య, ఎస్ కేసలాం బి.మాధవరావు ఏఐవైఫ్ మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హరిత అన్నారు సోమవారం కాగజ్నగర్ మండలం ఈజ్ గాం గ్రామంలో శాంతినికేతన్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హరిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణపై ఆమె సవివరంగా పరిశీలించి, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించారా,



కూర్చునే ఏర్పాట్లు, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల వంటి ప్రాథమిక వసతులు సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం జంబుగా నుండి పెద్ద బండ రహదారి మధ్యలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన వంతెన పనులను పరిశీలించి వంతెనకు ఇరువైపులా అప్రోచ్ రహదారి పనులు త్వరగా పూర్తిచేసి వంతెనను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు

ఈ తనిఖీలో సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- కలెక్టర్ హరిత**

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యు) ఎం.డేవిడ్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలన్నారు. వివిధ సమస్యల పై పత్రికలలో వచ్చే ప్రతికూల వార్తల పై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అర్జిదారుల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన రైసా భేగం ఇందిరమ్మ ఇల్లు మంజూరి గురించి, ఆసిఫాబాద్ మండలం జెండాగూడ గ్రామానికి చెందిన లోకండే పెంటు బాయీ తన భర్త మరణించినందున వితంతువు పెంచను మంజూరి గురించి , కేరి మేరి మండలం పరాశీదోలి గ్రామానికి చెందిన వై. జగ న్నాథ్ తాను చేపట్టిన




రహదారి మరమత్తు పనులు బిల్లులు చెల్లించుట గురించి, కాగజ్ నగర్ పట్టణానికి చెందిన శాన్ మహమ్మద్ తనకు రావలసిన పించను ఆపుదల చేసినందున పింఛను ఇప్పించుట గురించి, కాగజ్ నగర్ పట్టణంలోని పోచమ్మ బస్తికి చెందిన వేల్పురి రామన్ తన పట్ట భూమిని భూ కొలతల అధికారి చే కొలతలు చేయించుటకు, జైనూరు మండలం గౌరీ గ్రామానికి చెందిన మేస్రం శేఖు తనకు వ్యవసాయ బావి మంజూరి గురించి, సిర్పూర్ టీ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన డోంగ్రి దుర్గమ్మ తాను సాగు చేస్తున్న ప్రభుత్వ భూమిని లావుని పట్టా చేయుట గురించి, కాగజ్ నగర్ పట్టణం సర్ సిల్క్ కాలనీకి చెందిన గుండె సమ్మక్క తనకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి పై నుండి విద్యుత్ తీగలు వెళ్తున్నందున వాటిని తొలగించుట గురించి దరఖాస్తు చేసుకున్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు, ధరఖాస్తు దారులు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి "నో" చెప్పండి

**తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఎ.ఈ.ఎస్. భాస్కర్ రెడ్డి**

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి "నో" చెప్పాలని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఎ.ఈ.ఎస్. భాస్కర్ రెడ్డి అన్నారు. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజాపాలన ప్రకృతి ప్రణాళిక లో భాగంగా జిల్లా కేంద్రంలోని శ్రీనిధి టీచర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో ఎకో క్లబ్ కన్వీనర్, ప్రిన్సిపల్ రవికుమార్ తో కలిసి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ.ఈ.ఎస్. మాట్లాడుతూ సింగిల్ ప్లాస్టిక్ వినియోగం వలన పర్యావరణానికి హాని కలుగుతుందని, భూమి, నీరు, జీవ వ్యవస్థలకు నష్టం కలుగుతుందని తెలిపారు. నిత్య జీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు పాటించ వలసిన నియమాలు, ప్రత్యామ్నాయ మార్గాలపై వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాల వలన పర్యావరణ వ్యవస్థలు, వన్యప్రాణులు, నీటి వనరులకు



ముప్పు కలుగుతుందని తెలిపారు. వస్త్ర సంచులు, తిరిగి ఉపయోగించే సీసాలు, జీవ విచ్చిన్నమయ్యే పదార్థాల వంటి సుస్థిర పద్ధతులను అవలంబించడం, పునర్వినియోగ సూత్రాలను, సామాజిక అవగాహనను ప్రోత్సహిస్తూ విద్యార్థులు మార్పుకు వారధిగా వ్యవహరించాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించి పరిశుభ్రమైన, పచ్చని, సుస్థిర సమాజానికి దోహదపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్, అక్షిత బ్యూరో:** సోమవారం జరిగిన ప్రజావాణి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం కొరకు వచ్చిన వారి ఫిర్యాదులను పూర్తి స్థాయి లో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 135 పిర్యాదులు స్వీకరించారు.

ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను పూర్తి స్థాయి లో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు.

ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న సమస్యలను పూర్తిగా అర్థం చేసుకుని, అవసరమైన విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా నిర్ణీత కాలంలో పరిష్కరించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల వారిగా డి పి ఓ ,పంచాయతీ రాజ్, గృహ నిర్మాణము డీఆర్‌డీఏ, ప్రణాళిక శాఖ, భూ సేకరణ విభాగాలకు చెందిన అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై వివరణ ఇవ్వాలని కోరారు. వారంలోపు అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, గత వారం అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, ఇంకా పెండింగ్‌లో ఉన్నవి వంటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను స్పష్టమైన నమూనాలో సమర్పించాలని అధికారులకు ఆదేశించారు.

99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అధికారులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మండల, మున్సిపాలిటీ, జిల్లా స్థాయిలో రోజువారీ షెడ్యూల్ ప్రకారం ప్రజలు,.ప్రజా ప్రతినిధులునిర్వహించిన కార్యక్రమాలను తప్పని సరిగా ఫోటోలు పంపించాలని సూచించారు.

ప్రతి రోజూ చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు , వివరాలను కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూపులో అప్లోడ్ చేయాలని, ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ రెవెన్యూ రాజేశ్వరి ,జడ్.పి సి ఇ ఓ సుధీర్, డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల, అక్షిత ప్రతినిధి:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లోని సోమవారం ప్రభుత్వ బాలి కల ఉన్నత పాఠశాల పదవ తర గతి పరీక్షా కేంద్రంను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు, తదితర వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రం వద్ద వైద్య శిభిరం, మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. ఓఆర్ఎస్ ద్రావణాన్ని సిద్ధంగా ఉంచి అవసరమైన విద్యార్థులకుఅందజేయాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించ రాదని పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్‌తోనే కేంద్రాలకు తరలించి పరీక్ష అనంతరం పోస్టా ఫీసులో డిపాజిట్ చేయాలన్నారు. అనంతరం పలు తరగతి గదుల్లో తిరిగి విద్యార్థులు పరీక్ష రాసే



విధానాన్ని పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మిల్లింగ్ ప్రక్రియ వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**- జిల్లా కలెక్టర్ హరిత**

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** జిల్లాలోని రైస్ మిల్లర్లు మిల్లింగ్ ప్రక్రియ వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. హరిత అధ్యక్షతన రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ధాన్యాన్ని సమయానికి మిల్లింగ్ చేసి, నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు.ధాన్యం సేకరణ అనంతరం మిల్లింగ్ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం చోటుచేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట గడువుల్లో పనులను పూర్తి చేయాలని సూచించారు. బియ్యం నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. మిల్లింగ్ ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు.ధాన్యం రవాణా, నిల్వ, మిల్లింగ్ వంటి అంశాలపై సమగ్రంగా చర్చించబడింది. రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకుంటారని కలెక్టర్ హామీ ఇచ్చారు. రైతులకు, ప్రభుత్వానికి నష్టం కలగకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మిల్లింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యం ప్రదర్శించినట్లయితే కఠిన



చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన బియ్యం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# అలంకనిపేట అంగన్‌వాడీకి ఎస్‌బీఐ 'సిఎస్ఆర్' చేయూత

## శాఖాధికారి ఐలయ్య చొరవతో డిజిటల్ టీవీ, ఆట వస్తువుల పంపిణీ

**నర్సంపేట,అక్షిత ప్రతినిధి:** మండలంలోని అలంకనిపేట అంగన్‌వాడీ కేంద్రం అభివృద్ధికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) నెక్కొండ శాఖాధికారి ఐలయ్య ప్రత్యేక చొరవతో అండగా నిలిచారు. ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ పరిధిలో నిర్వహిస్తున్న సంస్థాగత సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా సోమవారం ఈ కేంద్రానికి అవసరమైన అధునాతన బోధనా పరికరాలు, క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ బృహత్తర కార్యక్రమానికి మిత్ర హోలిస్టిక్ హెల్త్ సొసైటీ తన వంతు సహకారాన్ని అందించింది.






చిన్నారులకు ఆటపాటల మధ్య డిజిటల్ విద్యాబోధన అందించేందుకు వీలుగా ఒక అధునాతన క్యూ ఎల్ఈడీ టీవీని పంపిణీ చేశారు. వీటితో పాటు పిల్లల ఆరోగ్య రక్షణ కోసం స్టీల్ వాటర్ ఫిల్టర్, శారీరక దృఢత్వం కోసం బాస్కెట్‌బాల్ కిట్లు, రకరకాల ఆట వస్తువులు మరియు స్టేషనరీ సామగ్రిని కేంద్రానికి అప్పగించారు.

### పిల్లల భవిష్యత్తుకు 'పొదుపు' ప్రాధాన్యత:

ఈ సందర్భంగా ఎస్‌బీఐ నెక్కొండ శాఖాధికారి ఐలయ్య మరియు గ్రామ సర్పంచ్ నిరోషా శ్రావణ్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత చిన్నారులకు చిన్నతనం నుంచే నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో ఈ సాయం చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఇప్పటి నుంచే పొదుపు అలవాటు చేసుకోవాలని ఐలయ్య సూచించారు. బ్యాంకింగ్ రంగంలోని వివిధ పొదుపు పథకాల ద్వారా పిల్లల ఉన్నత చదువులకు అవసరమైన ఆర్థిక భరోసా కల్పించుకోవచ్చుని, తద్వారా వారి భవిష్యత్తుకు గట్టి పునాది వేయవచ్చని తల్లిదండ్రులు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అంగన్‌వాడీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని వివరించారు. కేంద్రం పనితీరును మెరుగుపరిచేందుకు శిశు అభివృద్ధి పథక అధికారి సుమతి, పర్యవేక్షకులు సీత ఆధ్వర్యంలో పర్యవేక్షణ బాధ్యతలను కేటాయించారు. అంగన్‌వాడీ కేంద్రం-1 బాధ్యతలను ఉపాధ్యాయురాలు కనకవ్వ, కేంద్రం-2 బాధ్యతలను ఉపాధ్యాయురాలు వనజ పర్యవేక్షించనున్నారు. వీరికి రాజేశ్వరి సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. ఈ కార్యక్రమంలో మిత్ర హోలిస్టిక్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మీరెడ్డి, అంగన్‌వాడీ సిబ్బంది, మిత్ర సొసైటీ ప్రతినిధులు మరియు బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు

**నారాయణపేట,అక్షిత ప్రతినిధి:**
బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించనున్న



అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేయడం తీవ్రంగా ఖండించబడింది.

ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ, సీనియర్ నాయకులు రతంగ్ పాండు రెడ్డి,మున్సిపల్ చైర్మన్ కొండా శ్వేత , మున్సిపల్ కౌన్సిలర్లు రాము, ప్రభాకర్ (కమలపూర్), రాఘవేంద్ర, జీ. రాఘవేంద్ర రెడ్డి, అలాగే బీజేపీ నాయకులు రఘువీర్ యాదవ్, గోపాల్ యాదవ్, వెంకట్రాములు, రఘు రామయ్య గౌడ్, సైదప్ప,కృష్ణ, కిరణ్ ధగే,మహబూబ్ అలీ, చిన్న రఘు,తాజు లను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం జరిగింది.ప్రజాస్వామ్య పద్ధతిలో తమ హక్కుల కోసం



పోరాడే నాయకులను అడ్డుకోవడం అనేది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఇది ప్రభుత్వ వైఫల్యాలను దాచిపెట్టే ప్రయత్నమని బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేకపోతే ప్రజలతో కలిసి మరింత ఉగ్రరూపంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# ఆకస్మికంగా పదవ తరగతి పరీక్షా కేంద్రాలు కలెక్టర్ తనిఖీ

**వికారాబాద్, అక్షిత బ్యూరో:** సోమవారము జిల్లా కేంద్రంలోని పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ సంఘం లక్ష్మీబాయి గురుకుల పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా పర్యటించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు.

అనంతరం చీఫ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో విద్యార్థుల హాజరు, డ్యూటీ రిజిస్టర్, ప్రశ్నపత్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మెడికల్ సిబ్బంది గురించి ఆరా తీశారు.

పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు.

విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా అని ఆరా తీశారు. తప్పనిసరిగా సి.సి కెమెరా రికార్డింగ్ నడుమ ప్రశ్న పత్రాల బండిల్ సీళ్లు తెరవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఆరోగ్య కార్యకర్త అందుబాటులో ఉన్నారా పరీక్ష హాల్లోకి సిబ్బంది ఎవరైనా సెల్ ఫోన్లతో వచ్చారా అని కలెక్టర్ పరిశీలన చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, కాపీయింగ్ కు ఆస్కారం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు.



పరీక్షలు ముగిసేంత వరకు అప్రమత్తతతో పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు.

ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పూర్తి పారదర్శకంగా, పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు




# సిఐటియు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మందమర్రి బ్రాంచ్ ఆధ్వర్యంలో సోమవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. మంచిర్యాల్ రెడ్ క్రాస్ సొసైటీ బృందం సహకారంతో స్థానిక మదర్ తెరిసా హైస్కూల్ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ తుమ్మల రాజారెడ్డి, డీజీఎం పర్సనల్ అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీజీఎం అశోక్ మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా సిఐటియు నాయకులు నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలు అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలకు సింగరేణి యాజమాన్యం ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని తెలిపారు. జనరల్ సెక్రటరీ తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఈ శిబిరాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, కాగడాల ప్రదర్శనలు, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తలసేమియా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో 800కు పైగా తలసేమియా బాధితులు ఉన్నారని, వారికి రక్తదానం ఎంతో అవసరమని తెలిపారు. ఈ శిబిరానికి యాజమాన్యం, యూనియన్, ఎన్‌జీవోల సహకారం అభినందనీయమన్నారు.ఈ శిబిరంలో సుమారు 80 నుండి 100 మంది వరకు కార్మికులు, కార్మికేతరులు పాల్గొని రక్తదానం చేశారు. ఎన్‌జీవో ప్రతినిధి భువనేశ్వర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, దాని వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సలహాదారు ఎస్. నాగరాజు గోపాల్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్, అధ్యక్షుడు ఎస్. వెంకట స్వామి, బ్రాంచ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కొమ్మాల లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** వరంగల్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గీసుగొండ మండలంలోని కొమ్మాల లక్ష్మీనరసింహ స్వామిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. మాధవరెడ్డి తన సతీమణి దొంతి శాలిని రెడ్డి, కుమార్తె దొంతి అనన్య రెడ్డితో కలిసి ఆలయానికి చేరుకోగా, ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి గర్భాలయంలో దొంతి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు వేద ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..



నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల క్షేమమే ధ్యేయంగా స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, పాడిపంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.